


# ప్రమోషన్

## 'వాస్తవిక్' కథ

ఆ రోజు ఉదయం ఇంటెను వి
బయలుదేరినప్పుడు 'ఈరోజైనా టైమ్ కు
సరిగ్గా ఫాక్టరీ చేరుకోవాలి' అని గట్టిగా ని ్ర
యించుకున్నాడు రంగయ్య. ఈ మధ్య రో గా
లేటయిపోతోంది. టైము దాటిపోయిన ఓ ము
వాత ఇన్ని నిముషాలు లేటుగా వస్తే అ న్న
నిముషాలు జీతంలో కట్ చేస్తారు. ఆ ్ర కా
రం చూస్తే ఈ వారమంతా కలిపి దాద పు
సగం రోజు జీతం పోయింది తనది. అం ను
కే ఈ రోజు పెందలాడే బయలుదేరా ష.
తమ ఫాక్టరీకి ఆలస్యంగా వెళ్ళడానికి అ ు
ఈ వెధవ బస్సులే కారణం.

తనొక్కడే కాదు, ఫాక్టరీలోని వర్క ్ర
అందరూ కూడా ఈ ఇబ్బంది వను వి
స్తూనే వున్నారు. ఉదయం ఫాక్టరీకి వచ్చే ట
పుడు మళ్ళీ సాయంకాలం ఇళ్లకి వెళ్ళే ట
పుడు బస్సులకోసం పడిగాపులు తప్ప పు.
ఫాక్టరీసైరన్ మోగగానే అందరూ ఒ ్క
మ్మడిగా గేటు బయటికి పరుగెత్తాలని చూ స్తా
రుగాని గేటు దగ్గర గూర్ఖా ఒళ్ళంతా డి
మందే వదలడుకదా! ఇక అక్కణ్ణుంచి ఒక టే
పరుగు. ఒక్కోరోజు అప్పటికే ఒకటి రెం ను
బస్సులు వచ్చి సిద్ధంగా వుంటాయి. నీ
వందలాదిగా ఉన్న వర్కర్లకు ఆ రెం ను
బస్సులుఎలా సరిపోతాయి? మళ్ళీ తోపుల ఎ,
తొక్కిడి తప్పవు. డ్రైవర్లు, కండక్టర్లు తిట్ట గా,
కసురుకున్నా వీళ్ళు లెక్కచేయరు. త. గా
అంతే! లేకపోతే ఆ రద్దీలో బస్సులోకెక్క ం
అసంభవం...

బస్సులో కూర్చుని ఆలోచిస్త న్న
రంగయ్య ఒక్కసారి బయటికి చూశ ప.
ఫాక్టరీ దగ్గరికొచ్చేసింది బస్సు. వాచ చూ సు
కున్నాడు. ఎనిమిది గంటలు కావడానికి ఇ కా
ఐదు నిమిషాలున్నాయి. తను బస్సుదిగి గే ు
దగ్గరికి చేరేసరికి మూడు నిమిషాలు ు
తుంది. అంటే ఇంకా రెండు నిమిషాలు గు
లుతాయన్న మాట! మనసులోనే లెక్కే ను
కుంటూ సంబరపడిపోయాడు రంగ య్య.
రోజూ ఇదే టైముకు రాగలిగితే తన జీ ం
లో ఒక్క పైసా కూడా కట్టనదు.
కి రెండు గేట్లున్నాయి. తను పని చేసే క్ట
వ్ రెండో గేటుకి దగ్గర కాబట్టి రోజూ ఆ
గేటులోంచే లోపలకు వెళతాడు తను.

బస్సు మొదటి గేటుదగ్గర ఆగి ది.
అక్కడ ఎందుకో చాలామంది వర్కర్లు గు పు
లుగా నిలబడివున్నారు. ఓ ఐదారురోజులన చీ
అక్కడ జనంగుంపులు గుంపులుగా పి

స్తూనే ఉన్నారు ానీ మరీ ఈ రోజంత ఎక్కు
వమందిని ఎప్పు ూ చూడలేదు. గేటు పక్కన
వేసిన షామియానా అంచులుకనిపిస్తున్నాయి.
అంతలో మైకు ోంచి ఎవరిదో గొంతు విని
పించింది "కా ేడ్స్...మనమందరం ఒన్నద

మ్ములం. మన ఐకమత్యం వర్ధిల్లాలి. వర్కర్స్
యూనియన్ జిందాబాద్"... అంటూ ఉప
న్యాసం మొదలెట్టగానే బస్సు ముందుకు కది
లింది. ఇక ఆ తరువాత బస్సు రొదలో
మాటలు సరిగా వినిపించలేదు.

రంగయ్య కూర్చున్న వల్లెటూరాయన రంగయ్యని అడిగాడు అదేంది ఆడ అంతమందున్నారు?"

'స్ట్రైయిక్ చేస్తున్నారు'

'స్ట్రైయికా... ఎందుకట?' ఆ ప్రశ్నకు రంగయ్య జవాబు చెప్పలేదు.

'ఎన్నిదివాలమండి చేస్తున్నరు'

"ఆరు రోజులయింది. ఆరుగురు కార్మిక నాయకులు హంగర్ స్ట్రైయిక్ చేస్తున్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెన్నీ తీరుస్తామని మేనేజ్‌మెంటువాళ్ళు ...గాటిచ్చేదాకా లేవరంట. ప్రాణంపోయినా స... హంగర్ స్ట్రైయిక్ మాత్రం మానరం...'. వివరంగా చెప్పాడు రంగయ్య.

'అట్లనా?' ఆశ్చర్యంతో నోరు తెరిచాడు అడిగినాయన.

అంతలో బస్సు ఆగడం... రంగయ్య దిగాడు. రోడ్డుదాటి రెండో ...టు దగ్గరికి చేరుకుంటూండగానే మొదటి గేటు వైపు నుంచి వస్తున్న సింహాద్రి కని...ంచాడు.

'ఏం సింహాద్రీ...స్ట్రైయిక్ కా...ప్మంచేనా? ఏమిటి కొత్త సంగతులు?' ... అడిగాడు కుతూహలంగా

వెంటనే ఖస్సుమని లేచా... సింహాద్రి.

'అక్కడ మనతోటి కార్మి...న సోదరులు ఆరురోజులమంచీ నిరాహారదీ... చేస్తున్నది ఎవరికోసం? మనకోసం కాదా! వెళ్లి చూసొద్దామని కూడా అనిపించదానీక...? చూసొస్తే పనికెమైనా ఎక్కడ నష్టపో...నోనని గబుక్కున లోపల దూరుతున్నావు ...దూ? భద్రన్న బాగా నీరసపడిపోయాడ... శ్రీరాములు సొమ్మసిల్లిపడిపోయాడు. మిగతా...వాళ్ళ పరిస్థితి కూడా అలాగే వుంది. డాక్ట...కేమో ఇంకా రాలేదు. అంటూ ఏకరువు పెట్ట...ను సింహాద్రి.

అది విని రంగయ్య చా...గా బాధపడిపోయాడు. తాను చాలా స్వా... పరున్నానిపించింది ఆ క్షణంలో. వెంట...కే వాళ్ళను చూసిరావడానికి అటువైపు బ...లు దేరాడు.

'ఆరురోజులుఉపవాసం ఉండడమే! అమ్మో! తనెప్పుడూ ఒకపూ... కూడాఉపవాసం వుండి ఎరుగడు. ఒకోసారి డబ్బుల్లేక ఉపవాసం ఉండవలసిన ...రిస్థితి ఎదురైనా కనీసం సగం కడుపైనా ...డేలా అప్పో సప్పో చేసి తినేవాడేతప్ప పూర్తిగా ఉపవాసం వుండి ఎరగడు. అలా...ంటిది పాపం వాళ్ళందరూ ఇన్నిరోజులు ఎ...ా ఉండగలుగుతున్నారో? అది కూడా కార్మికుల క్షేమం కోసం, శ్రేయస్సుకోసం.' ఇలా అనుకుంటూంటే రంగయ్య మనసు ద్రవించిపోయింది.


గబగబా నడిచి మొదటి గేటుదగ్గరికి చేరుకున్నాడు. ఇందాకటికన్నా ఇప్పుడు అక్కడ ఎక్కువమంది గుమిగూడి వున్నారు. దాదాపు ఫాక్టరీలోని సగం వర్కర్లు అక్కడే వున్నారుకాబోలు.

జనం మధ్యగా చోటు చేసుకుంటూ ముందుకు చొచ్చుకుపోయాడు రంగయ్య. హంగర్ స్ట్రైయిక్ కాంపులో ఆరుగురు కార్మిక నాయకులు వరసగా పడుకుని వున్నారు. అందరి శరీరాలు ఒకేలా నీరసించిపోయాయి. మాసిన గడ్డాలతో, నిస్తేజమైన కళ్ళతో పీక్కుపోయిన మొహాలతో నిశ్చలంగా పడుకునివున్న నాయకులను చూడగానే రంగయ్య మనసు మరింత కరిగిపోయింది. ఒకే ఫాక్టరీలో పని చేస్తున్న కనీసం వాళ్ళ పేర్లయినా తెలుసుకోనందుకు తనను తానే తిట్టుకున్నాడు. యూనియన్ ఎలెక్షన్లప్పుడు ఎవరెవరో వచ్చేవారు. తమకే ఓటు వేయమనిఅడిగేవారు. మీటింగులు పెట్టి ఉపన్యాసాలు ఇచ్చేవారు. తమకే ఓటు వేయమని అడిగేవారు. మీటింగులు పెట్టి ఉపన్యాసాలు ఇచ్చేవారు. 'కార్మికుల శ్రేయస్సుకోసం అది చేస్తాం, ఇది చేస్తాం'అని వాగ్దానాలు చేసేవారు. అలాంటి వారి గురించి తను ఏనాడూ పట్టించుకోలేదు. తన నిర్లిప్తతను చూసి తోటి కార్మికులు తన వెనకాల విమర్శించినా తను లెక్కచేయలేదు. తన డ్యూటీ తాను చేసుకుంటూ, ఎవరి జోలికి పోకుండా తటస్థంగా ఉండటం తన అలవాటు. ఫాక్టరీ...ఇల్లు...డ్యూటీ...భార్య పిల్లలు...ఇవి తప్ప తనికింకో ప్రపంచమే లేదు. ఇతర వర్కర్లలా తాగుడు వ్యసనం కాదుగదా కనీసం బీడీ, సిగరెట్లు, కాఫీ, టీల అలవాటు కూడా లేదు. తన ఈ పద్ధతి చూసి అందరూ నవ్వుకుంటున్నారని తనకు తెలుసు. 'పిసినారి' అని ఎద్దేవా చేస్తున్నా...ని కూడా తెలుసు. అయినా వాటన్నిటికీ అతీతుడైనట్టు 'పనే పరమార్థం' అనుకుంట... ఉండిపోయాడు తను.

కొందరు వర్కర్లు యూనియన్ లీడర్లతో ఏదో మాట్లాడుతున్నారు. మిగతావాళ్ళు అక్కడక్కడ గుంపులుగా నిలబడి వాళ్లలో వాళ్ళే చర్చించుకుంటున్నారు. రంగయ్య కాసేపు అక్కే నిలబడ్డాడు. ఏం చేయాలో తోచలేదతనికి. నిరాహారదీక్షలో ఉన్నవా...కేసి మళ్ళీ మళ్ళీ చూశాడు. పూర్తిగా కళ్ళు తెరవడానికి కూడా ఓపికలేక నూగమ్ము... పడుకున్న ఆ నాయకుల్ని చూస్తూంటే చాలా భయమేసిందతనికి. 'మరో రెండు రోజులలాగే ఉంటే వీళ్ళు చచ్చిపోతారేమో అయ్యో...ఇప్పుడెలా?'అని లోలోపల తెగబాధపడిపోయాడు.

అంతలో మైకులోంచి మాటలు వినిపించసాగాయి.

'కామ్రేడ్స్...మన కార్మిక నాయకులు ప్రాణాలకు సైతం తెగించి నిరాహారదీక్ష చేస్తున్నసంగతి మీకంతా తెలుసు. మన డిమాండ్లన్నీ మేనేజ్‌మెంటువారు అంగీకరించేదాకా వీళ్ళీ దీక్ష విరమించరు. దీక్ష ప్రారంభించి ఇవాళ్టికి ఆరు రోజులైనా కనీసం సంప్రదింపులకైనా పిలుపురాలేదు. దీన్నిబట్టి మేనేజ్‌మెంట్ వాళ్ళు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతున్నది. కార్మికులు గడించిపెట్టే లాభాలే వాళ్ళకు కావాలి గానీ మన



కష్టసుఖాలు వాళ్లకక్కర్లేదు. అందుకే మరీ మరీ చెబుతున్నాను...మనందరం ఐకమత్యంగా ఉండాలి. ఐకమత్యంతో పోరాడాలి. మన కోర్కెల్ని సాధించుకోవాలి. అంతవరకూ మనం విశ్రమించకూడదు. దీక్ష విరమించకూడదు. దీనికి మీ అందరి సహకారం ఎంతో అవసరం మనం కలిసికట్టుగా యూనియన్‌కు కట్టుబడివుంటేనే ఇది సాధ్యం. వర్కర్స్ యూనియన్ జిందాబాద్...కార్మికులఐకమత్యం వర్ధిల్లాలి...'

వందలాది కంఠాలు 'జిందాబాద్' అంటూంటే తనూ గొంతు కలిపాడు రంగయ్య.

'ఆ...ఇక మీరంతా డ్యూటీకి వెళ్లండి.' అని గడ్డం కామ్రేడ్ ఉపన్యాసాన్ని ముగించగానే అందరూ అక్కణ్ణుంచి కదిలారు. రంగయ్య కూడా తన సెక్షన్ కేసి వచ్చాడు. గేటు దగ్గరికొచ్చాక వాచీ చూసుకున్నాడు. ఈ రోజు ముప్పావుగంట లేటు!

లోపలికెళ్ళినతరువాత కూడా ఏం చెయ్యాలనిపించలేదు... వే చేయబుద్ధి కాలేదు రంగయ్యకు.అతని కళ్ళ ముందు నిరాహారదీక్ష చేస్తున్న ఆ కార్మిక నాయకుల మొహాలే కదలాడుతున్నాయి. కాసేపు మిషిన్ ఆపు చేశాడు. అటూ ఇటూ ఓసారి చూశాడు. షెడ్డంతా ఖాళీ ఖాళీగా అనిపించింది. సగం మందికి పైగాబయటనే వున్నారు. అందరి పరిస్థితి తనలాగే వుంది. కొందరు మాత్రం మిషిన్ల దగ్గర పని చేస్తున్నారు. మిగతావాళ్ళంతా అక్కడక్కడ చిన్న చిన్న గ్రుపులుగా ఏర్పడి హంగర్ స్ట్రైక్ గురించి, ఆ నాయకుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆందోళనగా మాట్లాడు కుంటున్నారు. తను కూడా వాళ్ళాలా చర్చల్లో పాల్గొనాలని, తన శ్రేయస్సు కోసం ప్రాణాలకు తెగించి పోట్లు పడుతున్న కార్మికనాయకుల పరంగా ఏదైనా చేయాలని అనిపించసాగింది. శ్రీరాములు పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని రేపటి లోగా అతను బతకడం కష్టమని ఎవరో అంటున్న మాటలు విని చాలా కంగారపడి పోయాడు రంగయ్య అంతలో బయటనుంచి కొందరు యూనియన్ మనుషులు లోపలికి రావడంతో వాళ్ళు ఏం వార్తలు మోసుకొచ్చారోనని ఆదుర్దాపడుతూ అటు వెళ్ళాడు. 'శ్రీరాములు పని ఇక అయిపోయినట్టే. ఆస్పత్రికి తీసుకెళ్ళకపోతే అతనుబతకడని డాక్టర్ చెప్పేశాడు' అని వాళ్ళు చెబుతుంటే రంగయ్యకి ఏడుపే వచ్చేసింది.

'ఐదు రోజులనుంచి మనకోసం హంగర్ స్ట్రైయిక్ చేస్తున్న వారికి సానుభూతి సూచకంగా ఈ రోజు మధ్యాహ్నం మనమందరం లంచ్ మానేద్దాం.' అని ఒకయూనియన్ సభ్యుడు చెప్పగానే సంతోషంగా అంగీకరించాడు రంగయ్య. మిగతావాళ్ళు కుడా విధిలేక ఒప్పుకుంటున్నట్లు తలలూపారు. రంగయ్య ఇక అక్కడ నిలబడలేకపోయాడు. ఉడతాభక్తిగా తానూ కొంత సేవచేయాలనుకొని షెడ్డంతా తిరిగి కనిపించిన వాళ్ళందరితో ఈ రోజు మధ్యాహ్నం లంచ్‌కి కేంటిన్‌కి వెళ్లలద్దంటూ విన్నవించుకున్నాడు. రంగయ్య హడావిడి చూసి కొందరు ఆశ్చర్యపోయారు. మరికొందరు లోలోపలే నవ్వుకున్నారు.అతను మాత్రం అవేవి పట్టించుకోకుండా అందరికి విన్నవించుకోవడంమానలేదు.

మధ్యాహ్నం లంచ్ బ్రేక్‌లో కేంటిన్ దగ్గర నిలబడిన యూనియన్ సభ్యుల పరసన తానూ వెళ్ళి నిలబడ్డాడు రంగయ్య. భోజనానికి వచ్చిన కార్మికులను ఉద్దేశించి అక్కడ ఆరురోజులనుంచి వాళ్ళు మన కోసం నిరాహారదీక్షచేస్తుంటే మీరిక్కడ భోజనాలు చేస్తారా? వాళ్ళమీద సింపతీకోసమైనా ఒక్క పూట భోజనం మానేయలేరా? అని కసిరి వెనక్కి పంపించసాగాడు.


ఇంత చేసినా కేంటిన్‌లో భోజనాలు చేసిన కార్మికుల సంఖ్య తగ్గక పోవడం చూసి అతనికి ఒకటే ఆశ్చర్యం. చివరికి లంచ్‌టైం పూర్తయి కేంటిన్ తలుపులు మూసేదాకా అక్కడే వుండి ఆ తరువాత తన సెక్షన్ వైపు కదిలాడు రంగయ్యతను ఆ పూట భోజనం మానేయడం ఒక త్యాగమే అనిపించసాగింది అతనికి.కార్మికనాయకులకోసం ఆ మాత్రం చేయగలిగినందుకు చాలా సంతోషం కలిగింది. వారికోసం ఈ త్యాగం చేసితాను ధన్యుణ్ణయ్యాననుకున్నాడు.

సాయంకాలం ఎప్పటిలాగే బస్సు దొరకలేదు. హంగర్ స్ట్రైక్ కాంప్ దగ్గరకెళ్ళి చీకటి పడ్డాక మెల్లిగా ఇల్లు చేరుకున్నాడు.

రాత్రి భోజనానికి కూర్చున్నప్పుడు కూడా వాళ్ళే గుర్తుకొచ్చి అన్నం సహించలేదు రంగయ్యకి. వాళ్ళంతా నిరాహారదీక్ష పూనింది తనకోసమేనేమో అన్నట్టుగా ఫీలయిపోయాడు. పడుకున్నా సరిగ్గా నిద్రపట్టలేదు.కాసేపు కలతనిద్ర పట్టినా అన్నీ అవే కలలు.

మర్నాడు ఉదయం తొందరగా నిద్రలేచిన రంగయ్య అదే వీధిలో ఉన్న మల్లేశం ఇంటికి వెళ్ళాడు. మల్లేశం నిన్న థర్డ్ షిఫ్ట్ లో డ్యూటీ చేసి వచ్చాడు కనుక అతనికి కొత్త సంగతులేమన్నా తెలిశాయేమోనన్న ఆశ. కానీ అతనికసలు హంగర్ స్ట్రైయిక్ విషయం ఏమి తెలీదని విని ఆశ్చర్యం తోనూ, నిరాశతోనూ ఇంటికి తిరిగి వచ్చాడు. ఆ విషయంలో తానెందుకు ఇంతగా ఆందోళన చెందుతున్నాడో అతనికే అర్థం కాలేదు. నిన్నటి వరకు ఎంతో నిర్లిప్తంగా ఉన్న తాను ఒక్కరోజులో ఇంతగా మారిపోయినందుకు తనకే ఆశ్చర్యం వేసింది.

భార్య టిఫిన్ చేసి పెట్టేదాకా కూడా అతనికి కాలు నిలువలేదు. గబగబా బట్టలు వేసుకొని అప్పటికప్పుడు ఫ్యాక్టరీకి బయలు



దేరాడు. అప్పటికింకా ఏడే అయ్యింది కాబట్టి బస్సు సులభంగా దొరికింది. దారిపోడుగునా అతనికి మళ్ళీ అవే ఆలోచనలు. క్యాంపులోని కార్మిక నాయకులు నిరాహారదీక్ష సాగారు. ఇంతకాలంగా పనిచేస్తున్న తాను ఈ యూనియన్ గురించి కాని, దాని లీడర్ల గురించి కాని, సరిగ్గా తెలుసుకోనందుకు పశ్చాత్తాపం కూడా కలిగింది.

ఈ రోజు పెద్ద గొడవలే జరగవచ్చేమో. . . . శ్రీరాములు గనక మరణిస్తే కార్మిక సోదరులు ఊరుకోరు. మొత్తం ఫ్యాక్టరీని సర్వనాశనం చేయడానికి ప్రయత్నిస్తారు. ఇక అప్పుడు పోలీసులు రావడం, లాటీ చార్జీలు, కాల్పులు జరపడం సరేసరి. దాంతో కనీసం 10,12 మందయినా కాల్పుల్లో మరణిస్తారేమో! అప్పుడు ఊరు ఊరంతా అట్టుడికి పోతుంది. పేపర్లలో ప్రముఖ వార్తలన్నీ తమ ఫ్యాక్టరీ గురించే ఉంటాయి.

ఇలా ఏమేమో ఊహించుకుంటూ ఎంతో ఆందోళనగా మొదటిగేటు దగ్గరే బస్సు దిగాడు రంగయ్య. దిగి హంగర్ స్ట్రైక్ క్యాంప్ వైపు చూశాడు. చూసి అవాక్కయిపోయాడు. అక్కడ అసలు షామియానానే లేదు. నిన్న కార్మిక సోదరులతో కిటకిటలాడిన ఆ ప్రదేశం ఈరోజు బోసిగా ఖాళీగా ఉంది. అసలు అక్కడ హంగర్ స్ట్రైక్ క్యాంపు జాడలు కూడా లేవు. ఫ్యాక్టరీ గేటు దగ్గర పోలీసు వ్యాన్లూ అవీ ఉంటాయని ఊహించిన తనకు ఆ ఫ్యాక్టరీ గేటు పూర్తి గామూయబడి వెక్కిరిస్తున్నట్టుగా ఉంది.

రంగయ్య దిగ్భ్రాంతితో అలాగే నిలబడిపోయాడు. ఎటుపోవాలో, ఏం చెయ్యాలో తోచలేదు. ఎవరినయినా అడుగుదామన్నా అక్కడ ఒక నరమానవుడు కూడా కనిపించలేదు. వాచీ చూసుకున్నాడు. ఇంకా ఏడున్నర కూడా కాలేదు. ఇప్పుడేం చెయ్యటమా అని ఆలోచిస్తూ నింపాదిగా రెండో గేటు వైపుకు అడుగులు వేయసాగాడు.

ఎప్పుడూ లేనిది ఆరోజు ఎందుకో టీ తాగాలనిపించింది రంగయ్యకి. నిన్నటి నుంచి సరిగ్గా తిండి తినకపోవడం వలన కడుపులో బాధగా వికారంగా ఉంది.

ఫ్యాక్టరీకి వెళ్లడానికి ఇంకా సమయం ఉండటంతో కొంచెం దూరంలో ఉన్న ఇరానీ హోటల్‌కెళ్ళి టీ తాగి వచ్చాడు. కొద్దిగా తెరచి ఉన్న గేటులోనుంచి లోపలికెళ్ళి సెక్షన్‌కి వచ్చేశాడు. అప్పటికి వర్కర్లు ఎవరూ రాలేదు. బోలెడన్ని మిషిన్లతో నిర్మానుష్యంగా ఉన్న ఆ పెద్ద షెడ్డు తెరుచుకున్న పెద్ద రాకాసి నోరులా భయంకరంగా ఉంది. ఎప్పుడూ మిషిన్ల చప్పుడుతో, వర్కర్లతో సందడిగా ఉన్నప్పుడే చూశాడు కాని ఇలాని శ్శబ్దంగా నిర్జనంగా ఉన్న షెడ్డును తనెప్పుడూ చూడలేదు.

సైరను మోగింది. వర్కర్లు ఒక్కొక్కరుగా లోపలికి రాసాగారు. యూనియన్ సెక్రటరీ సోమసుందరం రాగానే రంగయ్య అతని దగ్గరకు వెళ్ళి 'ఏమైంది మనవాళ్ళ సంగతి?' అని ఆదుర్దాగా అడిగాడు. 'స్ట్రైక్ కాలాఫ్ అయిపోయిందిలే, నాయకులు నిరాహారదీక్షను విరమించుకున్నారు.' అన్నాడతను శాంతంగా.

'అవునా? ఎప్పుడు? ఎలా?' ఆశ్చర్యం, ఆతృత మిళితమైన స్వరంతో గబగబా ప్రశ్నించాడు రంగయ్య.

'నిన్నరాత్రి తొమ్మిది గంటలకు మేనేజ్‌మెంటు కార్మిక ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. ఒక గంటసేపు చర్చలు జరిగాక ఒప్పందాలు కుదిరాయి. ఇంకా నెలరోజుల్లో మనకోసం ఫ్యాక్టరీ వ్యాన్లు ఏర్పాటు చేస్తామని, మరో రెండునెలల్లోజీత భత్యాల సంగతి పరిష్కరిస్తామని , కార్మికులకు ఇళ్ళస్థలాల విషయం కూడా పరిశీలిస్తామని వాళ్ళు హామీ ఇచ్చిన తరువాత మనవాళ్ళు నిరాహారదీక్ష విరమించారు.' అని సోమసుందరం చెప్పగానే రంగయ్యకు చాలా ఆనందం కలిగింది. తమ సమస్యలు పరిష్కారం అయ్యాయని కాదు, నిరాహారదీక్షలో ఉన్న శ్రీరాములు, భద్రన్న మొదలైన కార్మికనాయకులంతా బతికిపోయారని.


ఇక ఆతరువాత రోజులు మామూలుగ గడిచిపోయాయి. హంగర్ స్ట్రైక్ సంగతి పాతబడిపోయింది. చాలామంది దాని విషయమే మరిచి పోయారు కూడాను. రంగయ్య యధాప్రకారం తనడ్యూటీ, తనిల్లు, సంసారం, భార్యా పిల్లలు, వీటిలోనే మునిగిపోయాడు.

కాని నెలరోజులు గడిచిపోయినా ఫ్యాక్టరీ వ్యానుల జాడలేదు. రోజూ వర్కర్లు బస్సుల కోసం యాతనపడటం తప్పలేదు. రంగయ్యకు చాలా ఆశ్చర్యం వేసింది. మేనేజ్‌మెంట్‌వారు ఇలా మాటతప్పారేమిటా అనుకున్నాడు.

ఈ నెలరోజుల్లో జరిగిన మరో పరిణామం ఏమిటంటే వర్కర్స్ యూనియన్ రెండుముక్కలు కావడం, శ్రీరాములు గ్రూపువాళ్ళు, భద్రన్న గ్రూపువాళ్ళు ఘర్షణపడి కొట్టుకోవడం, నాలుగైదుమంది కార్మికులు దెబ్బలు తగిలి ఆస్పత్రిపాలు కావడం వగైరా వగైరా.

ఇదంతా ఏమిటో, ఎందుకో రంగయ్యకి అర్థంకాలేదు. అప్పుడు కార్మికుల శ్రేయస్సుకోసం ప్రాణాలర్పిస్తామని చెప్పిన శ్రీరాములు, భద్రన్న మొదలైనవారంతా ఇప్పుడు ఎంచక్కా కొత్త కొత్త స్కూటర్ల మీద, మోటర్‌సైకిళ్ల మీద ఫ్యాక్టరీకి వస్తున్నారు. చేతికి వుంగరాలు , మెళ్ళో గొలుసులు ధరించి తిరుగుతున్నారు. ఇవన్నీ వాళ్ళకెక్కణ్ణుంచి వచ్చాయో అమాయకుడైన రంగయ్యకు ఎంతకూ బోధపడలేదు.

ఒకరోజు యూనియన్ సెక్రటరీ సోమసుందరం అకస్మాత్తుగా కనిపించినప్పుడు రంగయ్య తన సందేహాన్ని అతని ముందుంచాడు.



సోమసుందరం మొహం అద్ గా అయి


పోయింది. 'నేనిప్పుడు సెక్రటరీ నా లేను రంగయ్యా, రాజీనామా చేశాను' న్నాడు.

'ఎందుకు?' 'వాళ్లంతా ఒట్టి దొంగలు, యాజమాన్యంతో కుమ్మక్కై అమా యకులైన కార్మిక సోదరులను మోసం చేశార హంగర స్ట్రైక్ అంటూ నాటకమా బాగా డబ్బు సంపాదించుకున్నారు. ఒక్కొక్కరికి యాభైవేల చొప్పున ముట్టచెప్పా ట మేనే జ్‌మెంటు వారు. దాంతో కుక్క గా తోక ముడుచుకున్నారు వెధవలు. ఎంగి కూటికి కక్కుర్తిపడి కార్మికుల డిమాండ్ల నీళ్లొది లేశారు. ఈ సారి ఎలక్షన్లు రానీ, క్కొక్క దొంగనాకొడుకును మట్టి కరిపి చకపోతే నాపేరు సోమసుందరం కాదు'. వేశంతో చెప్పుకుపోతున్నసోమసుందరాన్ని స్తుంటే రంగయ్యకు మతిపోయినట్టయింది

మా రుమాట్లాడకుండా వెళ్లి తనస్థలంలో నిలబడ్డాడు. పనిచేస్తున్నాడన్న మాటేకాని అతని మనస్సు మనసులో లేదు. తీవ్రంగా ఆలోచిస్తు ది.' ఏదినిజం? ఏది అబద్ధం? ఎవ రిని నమ్మాలి? ఎవరిని నమ్మకూడదు?' అంతలో అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ ప్యూను రాము వచ్చి చెప్పాడు' ఇంజనీరు దొరగారు నిన్ను పిలుస్తున్నారు.'

ఏదైనా అర్జంటుపని కాబోలు అనుకొని మిషన్ ఆపుచేసి బయలుదేరాడు రంగయ్య. ఏ అర్జంటు పనివచ్చినా ఆయన తననే పిలు స్తాడు. చెప్పిన పని చక్కగా, తొందరగా చేస్తా డని తన మీద మంచిగురి ఆయనకు.

రంగయ్యను చూడగానే కాస్తంత మంచి చెడు మాట్లాడి ఆతరువాత పనిచెప్పే దొర గారు ఆరోజు అతను లోపలికి వెళ్ళగానే ఒక కవరును అతని చేతికందిచారు.




తనకు ప్రమోషన్ వచ్చింది కాబోలని మనసులోనే సంబరపడిపోయాడు రంగయ్య. కాని అంతలోనే అలాంటిదేదైనా ఉంటే షేకేండ్ ఇచ్చి స్వీట్ అడిగేవారే మరి' అన్న సందేహం కలిగింది.

1 అక్కడే చింపి చూడాలని మనస్సు ఆతుర పడింది కాని బాగుండదని ఇవతలికి వచ్చే సాడు. త్వరత్వరగా తన స్థలములోకి వెళ్ళి పోయి కవరును చింపి కాగితాన్ని తీసాడు

అందులో రాసినదాన్ని చదివాడు. అంతే మూర్ఛవచ్చినంత పనైందిఅతనికి ఆఉత్తరం తనది కాదేమోనని మళ్ళీ చదివాడు . సందే హంలేదు .అది తన ఉత్తరమే పేరు, అడ్ర స్సు ,బాడ్జ్య నెంబరు. . . . అన్నీ తనవే చూస్తుండగానే కళ్ళు బైర్లు కమ్మాయి. అక్ష రాలు మసకగా అల్లుకుపోయాయి. కళ్ళముందు

ఫ్యాక్టరీ, మిషన్లు, శ్రీరాములు, భద్రమ్మ .తనిల్లు భార్యాపిల్లలు అందరూ అన్నీ గిరగిరా తిరు

గుతున్నట్టనిపించింది. ఒళ్ళు తూలి కిందప డిపోయాడు. వెంటనే అక్కడి మిషన్లన్నీ ఆగి

పోయాయి. అందరూ పనిమానేసి పరిగెత్తుకు వచ్చారు. అంత హఠాత్తుగా అతనికేమైందో

వాళ్లకెవరికీ అర్థంకాలేదు. ఫస్టఎయిడ్ రూమ్‌కి తీసుకు వెళ్ళారు. అక్కడ బెడ్‌మీద పడుకో

బెడుతూంటె రంగయ్య పిడికిలిలో నలిగి ముద్దయిపోయిన ఒక కాగితం దొరికింది వాళ్ళకి.

విడదీసి చదివారు

రంగయ్య గారికి,

ఇటీవల జరిగిన హంగర్ స్ట్రైక్ లో మీరు పాల్గొనటమే కాక ఫ్యాక్టరీ ఆవర ణలో జనాన్ని పోగుచేయడం, వాళ్లను మేనే జ్‌మెంటు వారికి విరుద్ధంగా ప్రేరేపించటం వగైరా ఫ్యాక్టరీ రూల్సుకి విరుద్ధమైన పనులు చేసినందుకుగాను మిమ్మల్ని ఉద్యోగంలోనుంచి తొలగించటమైనది. అని రాసిఉన్న నోటీసు అది.

(అనేకమంది రంగయ్యలకు ఈ కథ అంకితం - రచయిత)